క్లుప్తంగా

మంచినీటి పథకానికి మరమ్మతులు


మరమ్మతు చేస్తున్న దృశ్యం

కొలిమిగుండ్ల: మండల కేంద్రం కొలిమిగుండ్లలో మంచినీటి పథకానికి సంబంధించి పైపులైన్ లీకేజీ కావడంతో ఆదివారం సర్పంచ్ శివరాముడు ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. బ్రిడ్జి వద్ద ప్రధాన పైపులైన్ సమీపంలో గేట్‌వాల్ పాడైపోయి నీరు వృథా అవుతుంది. స్పందించిన సర్పంచ్ మరమ్మతులు చేయించారు. వేసవి నేపథ్యంలో నీటిని వృథా చేయొద్దని సర్పంచ్ ప్రజలకు సూచించారు. మంచినీటి సమస్య ఏర్పడకుండా చర్యలు చేపడుతున్నామన్నారు.

పౌష్టికాహారం పంపిణీ


పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

డోన్ : ప్రభుత్వాసుపత్రిలో గర్భిణులు, బాలింతలు, రోగులకు ఆదివారం హోసన్నా వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో పౌష్టికాహార పంపిణీ జరిగింది. నంద్యాల పట్టణానికి చెందిన బీసీఎం డైరెక్టర్ యోహాస్ ఆర్థిక సాయంతో రోగులకు రొట్టె, గుడ్డు, పప్పు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు జాన్ ప్రభాకర్, బీసీఎం సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

శాంతియుత ఎన్నికలకు సహకరించండి


హెచ్ కొట్టాలలో కవాతు నిర్వహిస్తున్న సీఐ ప్రియతం రెడ్డి, ఎస్ఐ శివ శంకర్ నాయక్

బేతంచెర్ల: శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని సీఐ ప్రియతం రెడ్డి, ఎస్ఐ శివ శంకర్ నాయక్ కోరారు. ఆదివారం మండలంలోని హెచ్ కొట్టాల, గోరుమానుకొండ గ్రామాల్లో సీఐ ప్రియతం రెడ్డి, ఎస్ఐ శివ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు ఎన్నికల నిబంధనలను సీఐ వివరించారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడు మృతి


సయ్యద్ హుస్సేన్ పీరా మృత దేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి బుగ్గన

బేతంచెర్ల: పట్టణానికి చెందిన స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ ఖాజా సోదరుడు సయ్యద్ హుస్సేన్ పీరా(59) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదివారం సయ్యద్ హుస్సేన్ పీరా మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

ఘనంగా చౌడేశ్వరిదేవి పల్లకీ సేవ

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన చౌడేశ్వరిదేవికి పౌర్ణమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ, అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి కుంకుమార్చన అభిషేకం తదితర పూజలు జరిగాయి. సాయంత్రం చౌడేశ్వరిదేవి ఉత్సవ విగ్రహానికి పల్లకీ సేవ, సహస్రదీపాలంకరణ, ఊయల సేవ కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఇఫ్తార్ విందు


మసీద్ పేష్‌మాం, మౌజన్‌లను సన్మానించిన కాటసాని ఓబులరెడ్డి

బనగానపల్లె రూరల్ : పట్టణంలోని ఈద్గానగర్ కాలనీలోని మదీనా మసీద్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువనేత కాటసాని ఓబులరెడ్డి ముస్లిం పెద్దలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేష్‌మాం హఫీజ్ జమల్ మౌజన్‌లను కాటసాని ఓబులరెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి అత్తార్ జాహెద్‌హుస్సేన్, మసీద్ కమిటీ అధ్యక్షులు షరీఫ్, సెక్రటరీ అహమ్మద్ హుస్సేన్, ఉపాధ్యక్షుడు ఫారూఖ్, వైఎస్సార్‌సీపీ నాయకులు గౌండ మాబాషా, ఖాజాహుస్సేన్, గౌస్, మహబూబ్, ఇద్రూస్, దాదాబాషా, రషీద్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.


రూ.38.50 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం


కాలేనాయక్‌తాండా వరకు రూ. 68 లక్షలతో ఏర్పాటు చేసిన బీటీ రోడ్డు


పెద్దరాజుపాళెంలో రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు

పసుపల... అభివృద్ధి కళకళ!


రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం


రూ.83.13లక్షలతో నిర్మించిన బహుళప్రయోజన సౌకర్య గోదాం

గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు

గ్రామ సచివాలయం	రూ.38.50లక్షలు
ఆర్‌బీకే	రూ.23.94 లక్షలు
గోదాం నిర్మాణం	రూ.83.13లక్షలు
పెద్దరాజుపాలెం సీసీ రోడ్డు, కల్వర్	రూ.46 లక్షలు
పెద్దరాజుపాళెం బీటీ రోడ్డు	రూ.68లక్షలు
చిన్నరాజుపాళెం సీసీ రోడ్డు డ్రైన్	రూ.25లక్షలు
పసుపల చెరువు అభివృద్ధి	రూ.4లక్షలు

- తండా గ్రామాలకూ చేకూరిన మౌలిక వసతులు
- సీసీ రోడ్లతో తీరిన రహదారి సమస్యలు
- సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామీణులు

ఇది కదా... అభివృద్ధి

బనగానపల్లె : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి పెద్దపీట వేసింది. దీంతో పంచాయతీలతో పాటు మజరా గ్రామాలు అభివృద్ధి బాటపట్టాయి. పట్టణాలతో సమానంగా మౌలిక వసతులు కల్పించడంతో గ్రామీణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, సీసీ రోడ్లతో పల్లెలకు పట్టణ శోభ సంతరించుకుంది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవతో బనగానపల్లె నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుంది. ప్రత్యేకించి బనగానపల్లె మండల పరిధిలోని పసుపల పంచాయతీ అభివృద్ధిలో ముందువరసలో ఉంది. ఈ పంచాయతీ పరిధిలో రూ.3.9 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పసుపలతోపాటు మజరాలు పసుపలతండా, బద్రే నాయక్ తండా, పెద్దరాజుపాళెం, చిన్నరాజుపాళెం, చిన్నరాజుపాళెంతండా గ్రామాలు కళకళలాడుతున్నాయి. అదేవిధంగా డీబీటీ నాన్‌డీబీటీ ద్వారా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు 33 పథకాల ద్వారా రూ.29.28 కోట్లు లబ్ధి చేకూరింది. సచివాలయం, ఆర్బీకే సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు గ్రామీణులు. ప్రత్యేకించి రైతుభరోసా కేంద్రం ద్వారా రెండేళ్లలో రికార్డు స్థాయిలో 1,442 మెట్రిక్ టన్నుల ఎరువులు సకాలంలో అందడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు రైతులు. వెయ్యి మెట్రిక్ టన్నుల కెపాసిటీతో గోదాంను పసుపలలో ఏర్పాటు చేయడంతో రైతులు తమ దిగుబడులను నిల్వ చేసుకుంటున్నారు కూడా. ఏ మాత్రం అభివృద్ధి నోచుకోని పసుపల గ్రామ పంచాయతీ పరిధిలోని తండాలకు మౌలిక వసతులు చేకూరడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఆయా తండా గ్రామాల ప్రజలు.

ఎమ్మెల్యే కాటసాని కృషితో గ్రామం అభివృద్ధి



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కృషితో పసుపలతో పాటు మజరా గ్రామాలు అభివృద్ధి చెందాయి. ప్రత్యేకించి తండాలలో సీసీ రోడ్లు నిర్మించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇలాంటి అభివృద్ధి ఎప్పుడూ చూడలేదు. సర్పంచ్‌గా తన హయాంలో తండాలకు మౌలిక వసతులు కల్పించడం సంతోషంగా ఉంది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారం అభినందనీయం. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు.

–మోహన్‌బాబు, గ్రామ సర్పంచ్ పసుపల

ఊహించని అభివృద్ధి



పసుపల గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలు ఊహించని విధంగా అభివృద్ధి చెందుతున్నాయి. గతంలో ఎరువులు పొందాలంటే ఇక్కడి రైతులు తీవ్ర ఇబ్బందులుపడేవారు. వైఎస్సార్ ప్రభుత్వంలో గ్రామంలో ఏర్పాటు చేసి ఆర్‌బీకే ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందుతున్నాయి. సచివాలయ, ఆర్బీకేల సేవలు బాగున్నాయి. చాలా సంతోషంగా ఉంది.

–జనార్ధన్‌రెడ్డి, పసుపల గ్రామం

ఎమ్మెల్యే కాటసానికి కృతజ్ఞతలు



వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల వద్దకే పాలన సాగుతుంది. ప్రత్యేకించి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చొరవతో మా గ్రామం అభివృద్ధి చెందింది. రహదారి సమస్యలతో చాలా ఇబ్బందులు పడ్డాం. ప్రస్తుతం ఈ సమస్యలు తీరాయి. సచివాయ, ఆర్బీకేల సేవలు బాగున్నాయి. మండల కేంద్రానికి వెళ్లకుండానే పనులు అవుతున్నాయి. ఎమ్మెల్యే కాటసాని సాయం మరువం.

–వరశంకర్, పెద్దరాజుపాళెం గ్రామం

వ్యవసాయానికి ఈ వారం విద్యుత్ సరఫరా వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లోనే తొమ్మిది గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ రామమోహన్ చెప్పారు. కోవెలకుంట్ల, కలుగొట్ల, గుళ్లదూర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని జోళదరాశి, భీమునిపాడు, అమడాల, గుంజలపాడు, రేవనూరు, కలుగొట్ల, కోవెలకుంట్ల, పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు ఫీడర్లకు సంబంధించి ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని వివరించారు.

సంజామల: మండలంలో సోమవారం నుంచి వ్యవసాయానికి పగటిపూట ఏడు గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ దుర్గ శ్రీనివాస్ తెలిపారు. సంజామల, ఆకుమల్ల, పేరుసోముల, నొస్సం విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని ఫీడర్ల సంబంధించి విద్యుత్ సరఫరా వేళలు ఏఈ వివరించారు. ముక్కమల్ల, ఆల్వకొండ, రెడ్డిపల్లె, గిద్దలూరు, కానాల, ముదిగేడు, ఆర్.లింగందిన్నె, ఎగ్గొని, అక్కంపల్లె తదితర గ్రామాల్లో ఫీడర్ల పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరుకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఏఈ వివరించారు.

వాహనాల తనిఖీ


కారు డిక్కీని పరిశీలిస్తున్న ఎస్ఐ తిరుపాల్

బనగానపల్లె : మండలంలోని నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని పలుకూరు క్రాస్ రోడ్డు వద్ద ఎస్ఐ తిరుపాల్ ఆధ్వర్యంలో ఆదివారం వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ. 50 వేలకు మించి తీసుకెళ్లకూడదన్నారు. అంతకు మించి నగదు ఉంటే సరైన రసీదు ఉండాలని సూచించారు. అలాగే ఎన్నికలకు సంబంధించి ఎలాంటి మెటీరియల్ తరలించినా వాటి వివరాలను చూపించాలన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి


జంగాల వీధిలో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేష్


కొండపేటలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ జాకీర్‌హుసేన్

డోన్ : ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని జంగాల కాలనీలో కౌన్సిలర్ బోయ సుమలత, మల్లికార్జునరెడ్డి, శరత్‌బాబు, ఆర్ట్ రమణల ఆధ్వర్యంలో ఆదివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. చైర్మన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. రెండసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు ధారా ప్రతాప్‌రెడ్డి, రంగస్వామి, వంశీ, పెయింటర్ వెంకటేష్, రైల్వేనాయుడు తదితరులు ఉన్నారు.

మరోమారు ఆశీర్వాదించండి

పార్టీలు, కులమతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వాదించాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ జాకీర్‌హుసేన్ ప్రజలను కోరారు. పట్టణంలోని కొండపేటతో కౌన్సిలర్లు మౌళాభి, మహబూబ్‌బీ, బుర్రు రమాదేవి, దినేష్‌గౌడ్, మహేశ్వర రెడ్డి, రైల్వే నాగేంద్రల ఆధ్వర్యంలో ఆదివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో మాట్లాడి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మేడా రఘు, బుర్రు శ్రీధర్‌నాయుడు, ఫారెస్ట్ మళాలి, రంగస్వామి, పెయింటర్ మాబు, క్రిష్టారెడ్డి, దస్తగిరి, గేట్‌పైన రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్ని స్థానాల్లో వైఎస్సార్‌సీపీదే విజయం

- నాపై నమ్మకంతో మైలవరం పరిశీలకుడిగా బాధ్యతలు
- సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయి
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి



కోవెలకుంట్ల: 2024 సార్వత్రిక ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు విజయఢంకా మోగిస్తారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కోవెలకుంట్లలోని స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కర్రా మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాపై నమ్మకంతో కృష్ణా జిల్లా మైలవరం నియోజకవర్గ పరిశీలకుడిగా బాధ్యతలు అప్పగించారన్నారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా విజయవాడ ఎంపీ కేశినేని నాని, రీజనల్ కో ఆర్డినేటర్ అయోధ్యరామిరెడ్డి సహకారంతో శక్తి వంచన లేకుండా కష్టపడి మైలవరం అసెంబ్లీ అభ్యర్థి సర్నాల తిరుపతియాదవ్ గెలిపించి సీఎంకు కానుకగా ఇస్తామన్నారు. గడిచిన ఐదేళ్లకాలంలో రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తాయని పేర్కొన్నారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో పరిపాలన గ్రామస్థాయిలో వికేంద్రీకరణచేసి మహాత్మగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించారన్నారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులు, సర్కారు బడుల రూపురేఖలు మార్చివేశారన్నారు. ప్రస్తుతం ప్రజలు నివసిస్తున్న గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందుతోందన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో పార్టీ పటిష్టంగా ఉందని, పార్టీ శ్రేణులు, అభిమానులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మరోసారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ నెల 28న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల జిల్లాలో చేపట్టనున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని కర్రా పిలుపునిచ్చారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు


వాహనాన్ని తనిఖీ చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ మధు

డోన్ టౌన్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరం చేశామని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ మధు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఉదయం పట్టణ సమీపంలోని కోట్లవారి పల్లె వద్ద వైఎస్సార్ సర్కిల్‌లో వాహనాలను తనిఖీలు చేపట్టారు. ప్రతివాహనాన్ని పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించే విధంగా గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది దీపక్, పోలీసు కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు వలంటీర్ల రాజీనామా

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని బెలుం గ్రామానికి చెందిన ముగ్గురు వలంటీర్లు పెరుమాళ్ల రవి, హరిప్రసాద్, జీవి రాజు ఆదివారం వలంటీర్ పోస్టులకు రాజీనామా చేశారు. ఈమేరకు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సాయికృష్ణకు అందజేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ కార్యక్రమాల్లో వలంటీర్లు పాల్గొనకూడదనే ఆదేశాలు ఉండటంతో స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు వారు చెప్పారు. ఇకపై వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విజయం కోసం కృషి చేస్తామని చెప్పారు.

కొనసాగిన విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు


హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

కోవెలకుంట్ల: మండలంలోని గుళ్లదూర్తి గ్రామంలో జీర్ణోద్ధరణ గావించిన భద్రకాళీ సమేత వీరభద్రేశ్వరస్వామి ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం వేద పండితుల ఆధ్వర్యంలో ప్రాతఃకాలపూజ, జపపారాయణములు, అవాహిత దేవతాహోమాలు, గణపతి, రుద్ర, నవగ్రహ, చండీ, సుదర్శన, మూల, మంత్ర హోమాలు నిర్వహించారు. సాయంత్రం మహాస్నపనము, ధాన్యాధివాసము, పుష్ప, శయ్యాధివాసములు, ఆదివాస హోమాలు, మంగళహారతి తదితర కార్యక్రమాలు జరిగాయి. సోమవారం విగ్రహ, ధ్వజ, శిఖర ప్రతిష్ఠతో ఉత్సవాలు ముగియనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

సంజామల: మండల కేంద్రం సంజామల రైల్వే బ్రిడ్జి దగ్గర ఆదివారం ఓ వ్యక్తి నుంచి 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్ రెడ్డి తెలిపారు. కోవెలకుంట్ల మండలం గుళ్లదూర్తి గ్రామానికి చెందిన మద్దిలేటి మద్యం బాటిళ్లను తీసుకెళ్ళుత్తున్నాడన్న సమచారం మేరకు దాడులు చేశామన్నారు. అక్రమంగా తీసుకెళ్తున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని మద్దిలేటిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కోవెలకుంట్ల: మండలంలోని గుళ్లదూర్తి గ్రామంలో పేకాటరాయుళ్లను ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు బస్టాప్ సమీపంలోని సత్రంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందటంతో దాడి చేశామన్నారు. పేకముక్కలు, రూ. 8,920 స్వాధీనం చేసుకుని పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో మట్టలాదివారం


ఈత మట్టలతో చర్చి చుట్టూ తిరుగుతున్న క్రైస్తవులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న రెవరెండ్ ఆల్బర్ట్

బనగానపల్లె రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలలో మట్టల ఆదివారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈతమట్టలను చేత పట్టుకొని ప్రత్యేక ఆరాధనాలు నిర్వహించారు. మండల కేంద్రం బనగానపల్లె పట్టణంలోని సీఎస్ఐ టౌన్ చర్చిలో రెవరెండ్ ఆల్బర్ట్, బేతచర్ల రోడ్డులోని మదర్‌థెరిసా చర్చిలో ఫాదర్ బాబురాజ్, ఇతర చర్చిలతో ఫాదర్లు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఈత మట్టలను చేత పట్టుకొని ఆయా చర్చిల చుట్టూ తిరుగుతూ ప్రార్థన గీతాలు ఆలపించారు.

బేతంచెర్ల: మండల పరిధిలోని సిమెంట్ నగర్ సీఎస్ఐ చర్చిలో మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ రెవరెండ్ వినోద్, చర్చి నిర్వాహకులు డేవిడ్, సుధాకర్, స్వాములు ఆధ్వర్యంలో చర్చి ఆవరణంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ ప్రదక్షిణలు చేశారు.

రాబర్ట్ కోచ్ సేవలు మరువలేనివి

డోన్ టౌన్ : వైద్య రంగంలో డాక్టర్ రాబర్ట్ కోచ్ చేసిన సేవలు మరువలేనివని వైద్యులు శశికుమార్, కళ్యాణ్‌బాబు, టీబీ సూపర్‌వైజర్ అరుణ్ కుమార్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రాబర్ట్ కోచ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీబీ విభాగం వైద్య సిబ్బంది మంజుల, రామచంద్రారెడ్డి, కరీముల్లా, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


గురుకుల ప్రవేశ పరీక్షలో విద్యార్థినుల ప్రతిభ


ఎంపికైన విద్యార్థిని కేశవర్ధిని, శశి, హరిక, మధుప్రియ

బనగానపల్లె రూరల్ : మండలంలోని పాతపాడు ఎంపీపీ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభకనబరచి సీటు సాధించినట్లు పాఠశాల హెచ్ఎం శ్రీదేవి తెలిపారు. 2024–25వ విద్యా సంవత్సరానికి సంబంధించి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశం కోసం ఈ నెల 10న పరీక్ష నిర్వహించగా శనివారం ఫలితాలు విడుదల అయ్యాయి. పాతపాడు ఎంపీపీ పాఠశాల విద్యార్థినులు జి.కేశవర్ధిని, ఎం శశి, ఎం హరిక, మధుప్రియ కోవెలకుంట్ల బాలికల గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు హెచ్ఎం తెలిపారు.

పరీక్షల నిర్వహణపై తప్పుడు ఆరోపణలు!

- అంకిరెడ్డిపల్లె పరీక్షా కేంద్రంపై ఎల్లో మీడియాలో అసత్య కథనం
- తమ ఫిర్యాదుతోనే ఇన్విజిలేటర్ రిలీవ్ అంటున్న తల్లితండ్రులు


విద్యాశాఖ అధికారులకు విద్యార్థుల తల్లితండ్రులు రాసిన లేఖ

కొలిమిగుండ్ల: అంకిరెడ్డిపల్లె ఉన్నత పాఠశాలలోని పదో తరగతి పరీక్షా కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేశారని విద్యార్థుల తల్లింతండ్రులు మండిపడ్డారు. ఈనెల 18 నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలకు కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాలకు చెందిన క్రాఫ్ట్ టీచర్ ప్రేమ్‌సాగర్‌ను ఉన్నతాధికారులు ఇన్విజిలేటర్‌గా నియమించారు. పరీక్షా కేంద్రంలో మాస్ కాపీయింగ్ జరుగుతుందని, ఇతర ఇన్విజిలేటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రేమ్‌సాగర్ ఉద్దేశపూర్వకంగా ఎగ్జామ్ చీఫ్‌కు సెల్‌ఫోన్‌లో మెసేజ్ పంపాడు. ప్రేమ్‌సాగర్ తీరుతో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఇబ్బందులు పడటంతో భయాందోళనకు గురయ్యారు. ఈవిషయం విద్యార్థులు తల్లితండ్రుల దృష్టికి తీసుకెళ్లడంతో ఇనివ్రిజిలేటర్‌గా అతన్ని తప్పించాలని డీఈఓకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనను ఇన్విజిలేటర్‌గా రిలీవ్ చేశారు. 2022లో పరీక్షా కేంద్రంలో సంఘటన చోటు చేసుకున్న తర్వాత అధికారులు పకడ్బందీగా పరీక్షలు జరుపుతున్నారు. తనను రిలీవ్ చేశారనే ఉద్దేశంతో ఎల్లో మీడియా దృష్టికి తీసుకెళ్లడంతో అంకిరెడ్డిపల్లె పరీక్షా కేంద్రంలో మాస్ కాపీయింగ్ జరుగుతుందని అసత్య కథనాన్ని ప్రచురించడంపై తల్లితండ్రులు భగ్గుమంటున్నారు. సెంటర్‌కు చెడ్డపేరు తీసుకొచ్చేందుకు ఈవిధంగా చేయడం మంచిది కాదని పేర్కొన్నారు.

ఘనంగా హోలి వేడుకలు


గోరుమానుకొండ తండాల్లో యువకుల కోలాహలం

బేతంచెర్ల : మండల పరిధిలోని బుగ్గానిపల్లె తండా, గోరుమానుకొండ తండాలలో హోలి పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామదేవతలైన సేవలాల్ మహారాజ్, మారెమ్మ దేవతలకు తండాల మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. యువకుల ఈలలు కేరింతల మధ్య రంగులు చల్లుకుంటూ గ్రామ పురవీధుల్లో సంబరాలు చేసుకున్నారు. మహిళలు సంప్రదాయ నృత్యాలు చేశారు. బంధువులతో గ్రామంలో సందడి నెలకొంది. కార్యక్రమంలో గ్రామస్తులు రవీంద్ర నాయక్, వెంకటేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, పోల్యా నాయక్ పాల్గొన్నారు.